నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

మంగళవారం 28 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 28, 2023

SURYAPET

పేజీలు : 12
PAGES


# కడదాకా ప్రజల కోసం పని చేస్తా

ప్రధాన నగరాల సరసన సూర్యాపేటను నిలుపుతా..

అభివృద్ధితోపాటు ఉద్యోగ, ఉపాధిని పెంచడమే ధ్యేయం

మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు డిసైడ్ అయ్యారు

సూర్యాపేటలో బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్..
ఉమ్మడి జిల్లాలో 12 సీట్లలో గెలుపు

2014 మాదిరిగా ఈ సారి ప్రత్యేక మ్యానిఫెస్టో

ప్రతి పక్షాలతో ప్రజలకు కష్టాలు, చీకట్లు

నమస్తే తెలంగాణతో బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

9లో..




‘విద్యార్థి దశ నుంచే ఉద్యమాలు చేశాను. బతుకు దెరువు కోసం లాయర్ వృత్తి చేపట్టాను. పరిస్థితుల ప్రభావంతో తెలంగాణ ఉద్యమం వైపు నడిచాను. 14 ఏండ్లపాటు కేసీఆర్ వెంట ఉండడంతో ఎన్నో జీవిత, రాజకీయ విషయాలు నేర్చుకున్నా. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నా. ప్రాణం పోయేంత వరకు ప్రజల కోసమే సేవ చేస్తా’ అని బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. నమస్తే తెలంగాణకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి పలు విషయాలు వెల్లడించారు. ఎన్నికల హామీలన్నీ నెరవేర్చామని, ఈసారి అన్ని వర్గాలు మెచ్చేలా మ్యానిఫెస్టోను రూపొందించామని తెలిపారు. వేల కోట్ల నిధులతో సూర్యాపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, పట్టణాన్ని నగరాలకు దీటుగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని చెప్పారు. తనకు పోటీ ఎవరూ లేరని, మూడోసారి గెలుస్తానని తెలిపారు. ఉమ్మడి నల్లగొండలో 12కు 12 సీట్లు బీఆర్ఎస్‌వేనని స్పష్టం చేశారు.

*– సూర్యాపేట, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)*

# పచ్చని బతుకులను పగబట్టిన కాంగ్రెస్

## రైతు జీవితాలతో రాజకీయ చెలగాటం



పూటకో మాటతో బుసలు కొడుతున్న నేతలు

రైతు వెన్ను విరిచేలా వ్యవహారం

మొదటికే మోస వస్తుందని రైతుల్లో భయాందోళన

భూముల ధరలు పడిపోయే ప్రమాదం

నిరంతర కరెంట్ స్థానంలో 3 గంటల విద్యుత్

ఆచరణ సాధ్యం కాని 10హెచ్‌పీ మోటర్లతో దగాలు

వ్యవసాయంపై విరక్తి వచ్చేలా కాంగ్రెస్ చర్యలు

సాగుభూమి తగ్గిపోయి మళ్లీ వలసలకు ఆస్కారం

రోజుకో తీరుగా రైతు వ్యతిరేకతను ప్రదర్శిస్తున్న కాంగ్రెస్

మండిపడుతున్న రైతులు, రైతు సంఘాల నేతలు

12లో..

సమైక్య పాలనలో వ్యవసాయం అంటేనే విరక్తి పుట్టేలా చేసిన కాంగ్రెస్ పార్టీ మరోసారి అదే తరహా కుట్రలకు తెరలేపింది. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయం పచ్చబడడం, రైతు తలెత్తుకుని తిరుగడం అస్సలు ఆ పార్టీకి గిట్టడం లేదు. అందుకే అధికారమిస్తే ఇది చేస్తాం..అది చేస్తాం అంటూ ఆ పార్టీ నేతలు తిరోగమన మాటలు మాట్లాడుతున్నారు. 24 గంటల కరెంట్ తీసి 3 గంటల కరెంట్, దాని కోసం 5హెచ్‌పీ మోటర్లను పీకేసి 10హెచ్‌పీ మోటర్లను, విభజించు, తగదా పెట్టు అనే రీతిలో రైతు బంధును, ధరణి తీసి భూమి హక్కులను రైతుల నుంచి గుంజి కౌలుదారులకు వంటివెన్నో చేస్తామని బాజాప్తా ప్రకటిస్తున్నారు. స్వరాష్ట్రంలో నిశ్చింతగా ఉంటున్న రైతుల గుండెల్లో కాంగ్రెస్ నేతల మాటలు గుబులు పుట్టిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయం అధోగతి పాలుకావడమే కాకుండా ఎన్నో ప్రమాదాలు పొంచి ఉన్నాయన్న ఆందోళన రేపుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో సైతం అరకోటి నుంచి కోటి రూపాయలకు చేరిన ఎకరం భూమి ధర మళ్లీ డమాల్ అవుతుందని రైతులు భయపడుతున్నారు. 3 గంటల కరెంట్ అయితే సాగునే బంద్ చేసుకోక తప్పదని వాపోతున్నారు. 10హెచ్‌పీ మోటర్లు బిగించాల్సి వస్తే దాని కంటే మోటర్ల జోలికే పోకుంటే బాగుంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరణిని తీసేసి అన్ని పాత కాలమ్స్ పెట్టి కౌలుదారులకు హక్కులు కల్పిస్తే భూములపై అసలు రైతుల ఆశలు వదులుకోవాల్సిందేనన్న ఆందోళన కనిపిస్తున్నది. కౌలుదారులకు రైతుబంధు వర్తింపజేస్తే భూములు కౌలుకు దొరుకడమేమో కానీ.. భూములు పడావు పడి సాగు విస్తీర్ణం పడిపోవడం ఖాయమన్న చర్చ సర్వత్రా సాగుతున్నది.

*– సూర్యాపేట, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)*

# నేటితో ప్రచారానికి తెర

ఉమ్మడి జిల్లా అంతటా హోరెత్తిన ప్రచారం

12 చోట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభలు

పలు చోట్ల కేటీఆర్, హరీశ్‌రావుల రోడ్‌షోలు

పక్కా ప్రణాళికతో సాగిన బీఆర్ఎస్ ప్రచారం

అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ఎజెండా

కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు సైతం జిల్లాకు

మరోసారి బీఆర్ఎస్‌దే ఆధిపత్యమని సర్వత్రా చర్చ

10లో..

## కాళేశ్వరం జలాలతో బీడు భూములను సస్యశ్యామలం చేశాం



హత్యలు, అరాచకాలను రూపుమాపాం

గణనీయ సాగు విస్తీర్ణంతో ఉపాధి పెరిగింది

ఉద్యమ నాయకుడిగా ప్రతి సమస్యా తెలుసు

60 ఏండ్లలో చేయని అభివృద్ధిని పదేండ్లలోనే చేశాం

నియోజక వర్గంలో రూ.5,641.7 కోట్ల పనులు చేశా..

మెరుగైన విద్య, వైద్యాన్ని ప్రజలకు చేరువ చేశాం

మరోసారి అవకాశం ఇస్తే శాలిగౌరారం మండలానికి అయిటిపాముల లిఫ్ట్ ద్వారా సాగునీరు

బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

9లో..

## హుజూర్‌నగర్‌లో ఎవరూ చేయని అభివృద్ధి చేశాం




నాలుగేండ్లలో రూ.4 వేల కోట్ల పనులు జరిగాయి.

కాంగ్రెస్, బీజేపీకి అవకాశం ఇస్తే అభివృద్ధిని అడ్డుకున్నట్టే..

ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేశాం.. మరోసారి అవకాశం ఇస్తే మీ సేవకుడిగా పనిచేస్తా..

సాగర్ ఆయకట్టుకు కాళేశ్వరం నీళ్లు తీసుకొస్తా..

ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటుకు కృషి

ఫిషరీష్ హబ్‌గా పులిచింతల, చేప పిల్లల హేచరీస్‌గా పొనుగోడు, యాతవాకిళ్ల రిజర్వాయర్లను మారుస్తా

బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

2లో..

## సరిహద్దు నుంచే బీఆర్ఎస్ విజయ పరంపర



కోదాడలో జనానికి అందుబాటులో ఉండేది నేనే

నియోజకవర్గంలో రూ.2,400 కోట్లతో అభివృద్ధి పనులు

ఎన్నికల టూరిస్టు నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు

బయటపడిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వేనేపల్లి చీకటి ఒప్పందం

నాలుగున్నరేండ్లలో పల్లె నుంచి పట్టణం వరకు అభివృద్ధి

మరింత ప్రగతి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని జనం నమ్ముతున్నారు

సబ్బండ వర్గాల ప్రజల ఆశీస్సులతో మరోసారి గెలుస్తా

బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

4లో..